క్లుప్తంగా

నియామక పత్రం అందజేత

కంచిలి: డోలగోవిందపురం సచివాలయం పరిధిలో నూతనంగా ఎంపికైన వలంటీర్‌కు నియామక పత్రాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి బుధవారం అందజేశారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని సూచించారు. ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

సీఎం జగన్‌ను విమర్శిస్తే సహించేది లేదు

టెక్కలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టీడీపీ నాయకులు విమర్శిస్తే సహించేది లేదని మేధావుల ఫోరం అధ్యక్షుడు జి.వి.రెడ్డి మాష్టారు అన్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. టీడీపీ అధికారంలో ఉన్నపుడు చేసిన తప్పులకు ఇప్పుడు చంద్రబాబు జైలు జీవితాన్ని అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్న సీఎం వైఎస్ జగన్ వెంట ప్రజలు ఉన్నారన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన

ఇచ్ఛాపురం: హెచ్‌ఐవీపై అవగాహన కలిగి ఉండాలని ప్రివెన్షన్ యూనిట్ ఇచ్ఛాపురం శాఖ ప్రతినిధులు అన్నారు. వైసీబీ ప్రివెన్షన్ యూనిట్, ట్రక్కర్స్ ఇంటర్‌వెన్షన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాల, బాలికల జూనియర్స్ కళాశాలలో కళాజాతా ద్వారా హెచ్‌ఐవీపై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ మాధవరావు, సిబ్బంది శ్రావణి, రవికుమార్, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ



కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పలాస: పెదంచల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కళ్లద్దాలను బుధవారం పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇటీవల జరిగిన కంటి పరీక్షల్లో దృష్టి లోపం ఉన్నవారిని గుర్తించారు. కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు మండల నేత్ర వైద్యాధికారి రోణంకి వెంకటరమణ, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కె.ప్రసాదరావు, ఎం.వి. పట్నాయక్, కె.రవిబాబు, బి.శిరీష పాల్గొన్నారు.

ఒకేషనల్ విద్యతో ఉపాధి అవకాశాలు



విద్యార్థినులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దేవదాస్‌రెడ్డి

కంచిలి: ఒకేషనల్ విద్య నేర్చుకోవడంతో చక్కని ఉపాధి అవకాశాలు లభ్యమవుతాయని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మఠం సరియాపల్లి గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒకేషనల్ విద్య శిక్షణ తరగతుల్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణలో మెరిట్ సాధించిన విద్యార్థినులకు ధ్రువపత్రాలను అందజేశారు. స్థానిక సర్పంచ్ కొణపల సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందన



మోహన్‌సాయిని అభినందిస్తున్న హెచ్‌ఎం సుమలత

కవిటి: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా ఇటీవల ప్రకాశం జిల్లాలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించడంలో మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మోహన్‌సాయి చక్కని ప్రతిభ కనబర్చడం అభినందనీయమని హెచ్‌ఎం సుమలత అన్నారు. ఈ మేరకు మోహన్‌సాయిని పాఠశాల సిబ్బంది బుధవారం సత్కరించి అభినందించారు. విద్యార్థికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ విభాగం ఉపాధ్యాయులు తోటారావు, రవికుమార్ మహంతిలను హెచ్‌ఎం సుమలత అభినందించారు.

పంట పొలాలు పరిశీలన

సంతబొమ్మాళి: హెచ్‌ఎన్‌పేట, ఆకాశలక్కవరం, యామలపేట, కె.లింగూడు ప్రాంతాల్లో వర్షాలు పడక పాడైపోయిన పంట పొలాలను జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి రైతులలో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు వెయ్యి ఎకరాల్లో పంట పాడైపోయినట్లు గుర్తించామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పి.రవికుమార్‌రెడ్డి, నక్క భీమారావు, ముదిలి సంజీవ్, పాల మహేష్‌రెడ్డి, అంగ అప్పారావు ఉన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: వర్షాలు అనుకూలించక పంటలను నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం నాయకులు బమ్మిడి ఆనందరావు, ఎన్.మోహన్‌రావు కోరారు. నగరంపల్లి, సీతాపురం, కూర్మానాథపురం, వజ్రపుకొత్తూరు గ్రామాల్లో బుధవారం పర్యటించి పంట పొలాలలను పరిశీలించారు. నాయకులు బి.రామకృష్ణ, టి.భాస్కరరావు, ఎస్.చంద్రయ్య, ఎస్.బైరాగి ఉన్నారు.

నేటి నుంచి ‘వై ఏపీ నీడ్స్ జగన్’

- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకుల విజ్ఞప్తి



వజ్రపుకొత్తూరు రూరల్: కార్యక్రమంపై చర్చిస్తున్న నాయకులు, అధికారులు



కవిటి: మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మణరావు



కోటబొమ్మాళి: మాట్లాడుతున్న ఉమామల్లేశ్వరరావు



సోంపేట: మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురువారం నుంచి చేపడుతున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు కోరారు. ఈ మేరకు వజ్రపుకొత్తూరు గ్రామ సచివాలయంలో బుధవారం గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలో, మళ్లీ జగన్ ఎందుకు సీఎం కావాలలో వివరించాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలు ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేశారని, లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి కల్పించడంతో పాటు నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలు, ఆస్పత్రుల అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఎంపీడీవో ఈశ్వరమ్మ, సచివాలయ కన్వీనర్ వడ్డి కరుణాకర్ ఉన్నారు.

సోంపేట: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. గురువారం నుంచి ఈ నెల 23వ తేదీ వరకు పది సచివాలయాల పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బుధవారం తెలిపారు. సోంపేట సచివాలయం-1 పరిధిలో గురువారం ప్రారంభం కానున్న కార్యక్రమంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, ప్రత్యేక ఆహ్వానితుడు ఐ.లక్ష్మీనారాయణ, నాయకులు వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు, సోంపేట మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతంచేయాలని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావుతో కలిసి బుధవారం విలేకరులతో మాట్లాడి కార్యక్రమం వివరాలు వెల్లడించారు. మండలప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, పార్టీ నాయకులు సింగిపురం వినోద్, పేడాడ వెంకటరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ బోర పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే నాలుగున్నరేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని గురువారం నుంచి మండలంలోని పది గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తామన్నారు. 9న లొద్దపుట్టి, 10న ఈదుపు రం-1, 14న ఈదుపురం-2, 15న కేశుపురం, 16న బూర్జపాడు, 17న కొఠారీ, 20న ధర్మపురం, 21న తులసిగాం, 22న మండపల్లి, 23న బాలకృష్ణాపు రం గ్రామ సచివాలయం పరిధిలో ‘వె ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమాలను చేపడుతున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

నేటి నుండి సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్ జగన్

ఇచ్ఛాపురం: జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గురువారం నుండి మున్సిపాలిటిలోని సచివాలయాల పరిధిలోని వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఎన్ రమేష్ ఒకప్రకటన ద్వారా తెలియజేసారు. ఇందులో బాగంగా 16,17 వార్డు పరిది లాలాపేట సచివాలయంలో కార్యక్రమంను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

కవిటి: రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎందుకు అవసరమో కార్యక్రమాన్ని గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు కవిటి-1 సచివాలయంలో నిర్వహించనున్నట్లు సర్పంచ్ పూడి లక్ష్మణరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం కవిటి సచివాలయంలో గ్రామవలంటీర్లు, అధికారులు, పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ పాల్గొంటారన్నార. సమావేశంలో నాయకులు పూడి నీలాచలం, పాండవ చంద్రశేఖర్, పినింటి జయరావు, ధర్మారావు, ఎం.శీతారం, జన్ని లోకనాథం పాల్గొన్నారు.

క్రీడాకారిణులకు మంత్రి అభినందన



ప్రియమణి, జ్యోత్స్నలను అభినందిస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: నెల్లూరు జిల్లా ఆత్మకూరులో నెల్లూరు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన ఇద్దరు క్రీడాకారిణులు రాణించారు. వీరు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. కాశీబుగ్గకు చెందిన ప్రియమణి అండర్-19 విభాగంలో బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో మొదటి స్థానంలో, జ్యోత్స్న అండర్-19లో ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వీరిని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన స్వగృహంలో బుధవారం అభినందించారు. కార్యక్రమంలో శిక్షకుడు బొత్స మధు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ



పరామర్శలో జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు

సోంపేట: జింకిభద్ర సర్పంచ్ తామాడ పద్మావతి కుటుంబానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ బుదవారం పరామర్శించారు. పద్మావతి మామయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు వల్లయ్య ఇటీవల మృతి చెందారు. దీంతో కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఉపసర్పంచ్ సాహుకారి జానీ, పార్టీ నాయకులు బాబూరావు, పెద్దకోట అనంత్, నాతి సోమయ్య, లక్ష్మణరావు, ఫీల్డ్ అసిస్టెంట్ జానకి ఉన్నారు.

ప్రతిష్టాత్మకంగా ‘పల్లెనిద్ర’



మెటీరియల్‌ను అందజేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- నేటి నుంచి నియోజకవర్గంలో పల్లెనిద్ర కార్యక్రమాలు

టెక్కలి: ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో అందజేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు తలపెట్టిన పల్లెనిద్ర కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి కోరారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, సచివాలయ ఇన్‌చార్జిలు, వైఎస్సార్‌సీపీ నాయకులతో బుధవారం టెక్కలిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గురువారం నుంచి పల్లెనిద్ర కార్యక్రమాలను ప్రారంభించాలన్నారు. షెడ్యూల్ మేరకు ముందుగా జెండా ఆవిష్కరణలు, సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతో పాటు ఆయా గ్రామ సచివాలయాల్లో పల్లెనిద్ర కార్యక్రమాలను నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని కోరారు. గురువారం టెక్కలి గ్రామ సచివాలయం-1, కోటబొమ్మాళి గ్రామ సచివాలయం-1, సంతబొమ్మాళి గ్రామ సచివాలయం-1, నందిగాం గ్రామ సచివాలయం-1 పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి పల్లెనిద్ర కార్యక్రమాలను చేపడుతున్న ట్లు దువ్వాడ వాణి వెల్లడించారు. అనంతరం నియోజకవర్గం నాయకులకు కార్యక్రమాలకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేశారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు ఎస్.సత్యరాజ్, పి.ఫాల్గుణరావు, జె.బాబురావు, జేసీఎస్ ఇన్‌చార్జిలు జయరాం, నాగభూషణరావు నాయకులు బి.మురళీ, ఎం.అప్పారావు, ఎస్.భీమారావు, కె.గోవింద్, జి.అప్పలరెడ్డి, ఎ.రాహుల్, వై.అనంతయ్య, కె.సంజీవ్, బి.కృష్ణారావు, ఎం.నాగభూషణరావు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై ఫిర్యాదు



తహసీల్దార్ శేఖర్‌కు ఫిర్యాదు చేస్తున్న సంఘ సభ్యులు

కవిటి: మండల కేంద్రం కవిటి బస్టాండ్ నుంచి ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం చింతామణి అమ్మవారి గుడికి వెళ్లే మార్గంలో ప్రభుత్వస్థలాల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కవిటికి చెందిన ఉషోదయ యువజన సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు పాండవ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సభ్యులు తహసీల్దార్ పి.శేఖర్, ఎంపీడీవో పి.సూర్యనారాయణ, స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావులకు బుధవారం ఫిర్యాదులు అందచేశారు. గతంలో ఉన్న ఖాళీస్థలాల్లో ప్రైవేట్‌వ్యక్తులు నిబంధనలు బేఖాతరు చేస్తూ ఆక్రమణలకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అత్యంత రద్దీగా ఉన్న ఈ మార్గంలో తరచూ ట్రాఫిక్ అంతరాయాలు, ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వెంటనే ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆరంగి మధు, వెంకటరావు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మందస: ప్రకృతి వ్యవసాయ విధానంతో మేలు జరుగుతుందని ప్రకృతి వ్యవసాయం ఏడీపీఎం ధనుంజయరావు అన్నారు. నర్సింగపురం యూనిట్‌లో గల గిరిజన గ్రామమైన రాయికోలలో డాట్ ప్రూఫ్ మోడల్ విధానంపై బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ వరి చేను ఎండిపోతున్న సమయంలో భూమిని కాపాడుకోవడానికి డాట్ ప్రూఫ్ మోడల్‌లో ఎలా చేయాలో వివరించారు. రైతు శాశ్వత జీవామృత కుండి తయారు చేసుకుని, పొలాల్లో పెట్టుకోవాలన్నారు. గ్రామాలో రైతులకు అవసరమైన ఇన్‌పుట్, శిక్షణ కోసం ఎన్‌పీఎం షాప్‌లను ప్రారంభించి, రైతులకు ప్రకృతి వ్యవసాయాన్ని మరింత చేరువ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు 365 రోజులు ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. యూనిట్ ఆర్బీవో హేమసుందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఏ గోవిందరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, ఎంటీ సంజీవరావు, పలాస డివిజన్ ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో విప్లవాత్మక పాలన

- కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



మాట్లాడుతున్న పేరాడ తిలక్

నందిగాం: చరిత్రలో ఎన్నడూ ఎరుగని విప్లవాత్మక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు కావల్సిన అవసరం ఎంతైనా ఉందని కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. నందిగాంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో బుధవారం మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత జరిగిన అభివృద్ధిని ప్రజలు భేరీజు వేసుకోవాలని సూచించారు. గతంలో తలసరి ఆదాయం పరంగా మన రాష్ట్రం దేశంలో 17వ స్థానంలో ఉండగా జగన్‌మోహనరెడ్డి హయాంలో 9వ స్థానంలో ఉందని గుర్తు చేశారు. జగన్ అధికారం చేపట్టాక పారిశ్రామిక వృద్ధిరేటులో దేశంలో 22వ స్థానం నుంచి మూడో స్థానానికి, వ్యవసాయ వృద్ధి రేటు 27 నుంచి ఆరో స్థానానికి చేరిందని పేర్కొన్నారు. గురువారం నుంచి ప్రారంభం కానున్న ఏపీకి జగన్ ఎందుకు అవసరమో కార్యకమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, నాయకులు చిన్ని జోగారావు, కూన శాంతారావు ఉన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

ఇచ్ఛాపురం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ప్రిన్సిపాల్ రబీన్ కుమార్ పాఢీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం



నందిగాం: వాలీబాల్ క్రీడాకారులతో తిలక్ తదితరులు

నందిగాం: క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేనివిధంగా సహకారం అందజేస్తోందని.. దీన్ని క్రీడా కారులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నా రు. స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండలస్థాయి గ్రిగ్స్ పోటీలను ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి బుధవారం ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలను పాఠశాల స్థాయిలో నిర్వహిస్తుంటారని గుర్తు చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రాము, పీడీ జి.శ్రీనివాసరావు, కుర మాన బాలక్రిష్ణారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, అంబోడి విష్ణు, చిన్ని జోగారావు, విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు ససపల చిన్నారావు, ప్రగడ ఖగేశ్వరరావు, చిలుకు క్రిష్ణారావు, అనిల్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం



కవిటి: కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

కవిటి: క్రీడలతో శారీరక, మానసిక వికాసం లభిస్తాయని రాజపురం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాడెం ఈశ్వరరావు అన్నారు. మోడల్ స్కూల్ ఆవరణలో మండలస్థాయి గ్రిగ్స్ పోటీలను బుధవారం ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 348 మంది బాలబాలికలు కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. జోనల్ ఇన్‌చార్జి కె. పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో పోటీలను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు నిర్వహించారు. ఉపాధ్యాయులు రఘువు మోహనరావు, ఎం.నేతాజీ, ఎం.ఆనంద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు డిప్యూటీ ఈవో అభినందన

నందిగాం: నేషనల్ సైన్స్ డ్రామా పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన లఖిదాసుపురం ఉన్నత పాఠశాల విద్యార్థులను డిప్యూటీ ఈవో జి.పగడాలమ్మ అభినందించారు. పాఠశాలను ఆమె బుధవారం సందర్శించారు. విద్యార్థులను అభినందించడంతో పాటు నాటికలో పాల్గొన్న విద్యార్థులకు వెయ్యి రూపాయలు అందజేశారు. హెచ్‌ఎం చిలుకు కృష్ణారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

తిరుపతి బ్రహ్మోత్సవాలకు ఇచ్ఛాపురం నాట్యకారులు



ఎంపికైన నాట్యకారులు

ఇచ్ఛాపురం: పట్టణానికి చెందిన వెంకటేశ్వర డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీకి చెందిన 25 మంది నాట్యకారులు తిరుపతిలో టీటీడీ ఆధ్వర్యంలో జరుగనున్న బ్రహ్మోత్సవాల్లో ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని అకాడమీ అధ్యక్షుడు చిన్నాగురుస్వామి బుధవారం తెలిపారు. వీరంతా కూచిపూడి నాట్యగురువు ఏలేశ్వరశర్మ పర్యవేక్షణలో ప్రదర్శన ఇవ్వనున్నారన్నారు.

తక్షణ సాయం అందజేత

కంచిలి: చిన్నకొజ్జిరియా పంచాయతీ పరిధి చంద్రుపుట్టుగ గ్రామానికి చెందిన చెత్త ఖగపతి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన వైఎస్సార్‌బీమా పాలసీదారుడు. దీంతో నామినీగా ఉన్న అతని భార్య యశోదకు తక్షణ సాయంగా రూ. పది వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి యశోదకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గొనప సీతారాం, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు ఉన్నారు. అలాగే అరవసరియాపల్లి గ్రామానికి చెందిన బుడ్డెపు కేశవరావు, తాడి భూదేవిలు ఇటీవల మృతిచెందడంతో ఆయా కుటుంబాలను ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, నాయకులు పరామర్శించారు.

రూ. 60 లక్షలతో సీసీ రోడ్లు

ఇచ్ఛాపురం రూరల్: గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో రూ.60 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ బుధవారం తెలిపారు. కె.శాసనాం, హరిపురం, బూర్జపాడు, ఈదుపురం, కీర్తిపురం, బొడ్డబడ, ముశ్చింద్ర, తులసిగాం, మండపల్లి, కేశుపురం, లొద్దపుట్టి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అనుమతి వచ్చిందన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి
- చిన్నతుంగాంలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’



మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

సంతబొమ్మాళి: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. చిన్నతుంగాం గ్రామంలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ పి.తులసమ్మ, నక్క చింతామణి, వెఎస్సార్‌సీపీ నాయకుడు దువ్వాడ హైందవి, సంపతిరావు రాఘవరావు, తంగి బాబూరావు, పంగ మల్లేష్ ఉన్నారు.

92 పాఠశాలలకు క్రీడా కిట్లు పంపిణీ



క్రీడా కిట్లను అందజేస్తున్న అధికారులు

వజ్రపుకొత్తూరు రూరల్: చిన్నారులలో క్రీడా స్ఫూర్తి నింపుతూ మానసిక వికాసం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్రీడా కిట్లను విద్యావనరుల కేంద్రం వద్ద బుధవారం విద్యాశాఖాధికారులు దాశరథి, బి.వెంకటరమణ చేతుల మీదగా 92 పాఠశాలలకు అందించారు. వీటిలో 65 ప్రాథమిక, 16 జెడ్పీ ఉన్నత, పది ప్రాథమికోన్నత పాఠశాలలతో పాటు గురుకుల పాఠశాలకు 14 రకాల క్రీడా పరికరాలతో కూడిన కిట్లను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు అందించారు. అలాగే 91 పాఠశాలల్లోని గ్రంథాలయాలకు 6,041 ఎన్‌బీటీ బుక్స్, మరో 2,436 సిల్ బుక్స్ పంపిణీ చేశారు. క్రీడా కిట్లు, పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లస్టర్ రిసెర్స్‌పర్సన్స్ ఎస్.లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

సీఆర్‌ఎంటీ కుటుంబానికి సాయం

కవిటి: ఆర్.బెలగాం స్కూల్‌కాంప్లెక్స్ క్లస్టర్ రిజర్వుడు మానిటరింగ్ టీచర్ (సీఆర్‌ఎంటీ)గా జీరు జయరాం పని చేస్తూ ఇటీవల మృతి చెందారు. ఇతని కుటుంబానికి జిల్లా సంఘం తరఫున బుధవారం రూ.15 వేల సమకూర్చారు. ఈ మొత్తాన్ని మృతుని కుటుంబ సభ్యులకు కవిటి, కంచిలి ఎంఈవోలు ధనంజయమజ్జి, శివరాంప్రసాద్ బుధవారం అందజేశారు.

ఎస్సీ వర్గీకరణ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం కోరుతూ చలో హైదరాబాద్‌కు ఎంఆర్‌పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను సమితి ప్రతినిధులు బుధవారం పట్టణంలో ఆవిష్కరించారు. నాయకులు ఉర్నాన అప్పలరాజు, బెండి జగ్గారావు, రేగి శ్రీను, బవర క్రిష్ణారావు, శిమ్మయ్య, బాలయ్య, రామారావు పాల్గొన్నారు.